విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 25, జనవరి 2025

వలస బాటను నివారించాలి

- ఉపాధి హామీ చట్టాన్ని పారదర్శకంగా అమలు చేయాలి
- జిల్లా కలెక్టర్‌కు సీపీఐ, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం వినతి

విశాలాంధ్ర - అనంతపురం : వ్యవసాయ కూలీల వలస బాటను నివారించాలని, ఉపాధి హామీ చట్టాన్ని పారదర్శకంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్‌కు సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్, సహాయ కార్యదర్శి పి.నారాయణస్వామి, సీపీఐ కార్యవర్గ సభ్యులు బి.రమణయ్య, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బి.కేశవరెడ్డి, జిల్లా అధ్యక్షులు టి.రంగయ్య, చేతివృత్తుదారుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సి.లింగమయ్యలు శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో వ్యవసాయ పనులు లేనందున వ్యవసాయ కూలీలు,పేదలు వలస బాట పట్టారన్నారు. గ్రామాలకు గ్రామాలే ఖాళీ అయిందన్నారు. వ్యవసాయ కూలీలకు జీవించే హక్కును కల్పించేందుకు ఉద్దేశించిన ఉపాధి హామీ చట్టంను పారదర్శకంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలను అడ్డుకోవాలని కోరారు. ఈ చట్టం సమర్థవంతంగా అమలు చేయడం కోసం రాజకీయ నాయకుల జోక్యం పూర్తిగా నివారించాల్సిన అవసరం ఉందన్నారు. రాయలసీమ జిల్లాలలో వర్షాలు సరిగా లేకపోవడంతో గ్రామాలలో పనులు దొరకకపోగా బ్రతకడం కోసం అప్పులు చేస్తూ జీవనం సాగిస్తు, ఈ అప్పులు తీర్చడానికి ఉన్న గ్రామాలలో పనులు లేవు. దీంతో జీవనం కోసం వివిధ రాష్ట్రాలలో కోస్తా జిల్లాలకు వలసలు పోతున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మారుతు న్నప్పటికీ, వ్యవసాయ కూలీల జీవన పరిస్థితు లలో మార్పు రావడం లేదన్నారు. ఉపాధి హామీ కూలీలకు రోజు వేతనం 700/- రూపాయలు ఇవ్వాలని, జాబ్ కార్డు తో నిమి త్తం లేకుండా అడిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పనులు కల్పించాలి. ఉపాధి హామీలో చేసిన పనికి సకాలంలో వేతనాలు చెల్లించాలి. పెండింగ్ బకాయిలు చెల్లించాల న్నారు. రాయలసీమ ప్రాంతాలలో విద్యా ర్థులు చదు వులు పూర్తిచేసుకుని ఉద్యోగ అవకాశాలు లేక అనేక ఇబ్బందులు పడుతు న్నారన్నారు. ఇలాంటి పరిస్థితులు ఏర్పడ కుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకొని విద్యార్థులకు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం రాయలసీమ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పా టు చేయాలన్నారు. వ్యవసా యానికి సాగునీ రు అందిస్తే ఉపాధి అవకా శాలు పుష్కలంగా ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన తర్వాత రాజకీయ కారణా లతో తీసివేసిన ఉద్యోగులను తిరిగి విధు ల్లోకి కోవాలన్నారు. క్షేత్రస్థాయి సిబ్బందిపై కక్ష సాధింపులు, వేధింపులు నివారించా లన్నారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి డి.పెద్దయ్య, పెరుగు సంగప్ప, చిన్న రాయుడు, మల్లెల శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్‌ను అభినందిస్తున్న సీపీఐ నేతలు

విశాలాంధ్ర-అనంతపురం: ఉత్తమ ఎన్నికల అధికారిగా జిల్లా కలెక్టర్ బి.వినోద్ కుమార్‌ను శుక్రవారం కలెక్టరేట్లో సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి సి.జాఫర్, జిల్లా సహాయ కార్యదర్శి పి.నారాయణస్వామి, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బి.కేశవరెడ్డి, చేతి వృత్తిదారుల సంఘం వర్కింగ్ అధ్యక్షులు సి.లింగమయ్య అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సి.జాఫర్ మాట్లాడుతూ గడిచిన సార్వత్రిక ఎన్నికలలో చైతన్యవంతం చేయడం ఓటర్ లిస్టల జాబితాలో సవరణలో జాగ్రత్తలు తీసుకోవడం వంటి అంశాల ప్రతిపాదనపై ఉత్తమ ఎన్నికల అధికారిగా అనంత జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఎంపిక అవ్వడం పట్ల అనంత జిల్లాకే గర్వకారణమన్నారు. సందర్భంగా సీపీఐ జిల్లా సమితి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టి.రంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి డి.పెద్దయ్య, పెరుగు సంగప్ప, చిన్న రాయుడు, మల్లెల శ్రీనివాసులు, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి బి.రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రిసిటీ మీటర్ రీడర్స్ క్యాలండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-అనంతపురం : మీటర్ రీడర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ డిమాండ్ చేశారు. అనంతపురం ఉమ్మడి జిల్లా మీటర్ రీడర్స్ క్యాలెండర్ శుక్రవారం ఏఐటియుసి జిల్లా కార్యాలయం నందు ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణనకు ముఖ్య అతిథిగా రాజేష్ గౌడ్ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు వస్తున్న నేపథ్యంలో మీటర్ రీడర్సు ఉపాధి కోల్పోయే అవకాశం ఉందన్నారు. మీటర్ రీడర్స్‌కి ఉపాధి కల్పించే విధంగా ప్రభుత్వం చొరవచూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, యునైటెడ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు రమాదేవి, ఏఐటియుసి నాయకులు దుర్గాప్రసాద్,మీటర్ రీడర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి రమేష్ బాబు,వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్, అనంతపురం అధ్యక్షులు సుబ్రహ్మణ్యం,నాయకులు దస్తగిరి,సలీం తదితరులు పాల్గొన్నారు.

27 నుంచి జీ తెలుగులో ఎన్నాళ్లో వేచిన హృదయం

విశాలాంధ్ర - అనంతపురం : జీతెలుగు మరో కొత్త సీరియల్తో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆసక్తికరమైన కథ, కథనంతో రూపొందుతున్న సరికొత్త సీరియల్ ఎన్నాళ్లో వేచిన హృదయం జనవరి 27న ప్రారంభం కానుందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. బాధ్యతలు, బంధాలే ప్రధానంగా సాగే అందమైన ప్రేమకథ ఎన్నాళ్లో వేచిన హృదయం సోమవారం నుంచి శనివారం వరకు మధ్యాహ్నం 2:30 గంటలకు, మీ జీతెలుగులో ప్రసారమవుతుం దాన్నారు. ఎన్నాళ్లో వేచిన హృదయం సీరియల్ త్రిపుర (తన్విఁయ) అనే ఒక స్కూల్ టీచర్, వ్యాపారవేత్త అయిన బాలకృష్ణ(చందు గౌడ) మధ్య సాగే కథతో రూపొందుతోందన్నారు. కారు ప్రమాదంతో మానసిక వైకల్యానికి గురైన బాలకృష్ణ ఆరోగ్యం బాగుపడేందుకు అతణ్ని రామా పురం తీసుకొస్తారన్నారు. కుటుంబ బాధ్యతలతో సాగుతున్న త్రిపుర జీవితం బాలతో ఎలా ముడిపడుతుంది. ఇద్దరి జీవితాల్లో వచ్చే సమస్య లేంటి? అనే విషయాలు తెలుసుకోవాలంటే జీ తెలుగులో ప్రసార మయ్యే ఎన్నాళ్లో వేచిన హృదయం సీరియల్ని మిస్ కాకుండా చూసేయలన్నారు. చందు గౌడ, తన్వియ ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, ముంతాజ్, లక్ష్మణ్, ఉమ, కౌశల్, ప్రసాద్, కరాటే కల్యాణి, విశ్వ ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. అద్భుతమైన కథాంశం, ఆసక్తికరమైన మలుపులతో సాగే ఎన్నాళ్లో వేచిన హృదయం సీరియల్ మీరూ తప్పక వీక్షించాలన్నారు.

పాడి రైతులకు అందుబాటులో ఉండాలి

విశాలాంధ్ర-రాప్తాడు: మండలంలోని పాడి రైతులకు నిరంతరం అందుబాటులో ఉండాలని పశుసంవర్థక శాఖ ఏడీ డాక్టర్ రజనీ కుమారి ఆదేశించారు. రాప్తాడు పశు వైద్య కేంద్రాన్ని ఆమె శుక్రవారం సందర్శించారు. ఈసందర్భంగా పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రాప్తాడులో సబ్సిడీతో పాడి రైతులు నిర్మించుకున్న రెండు మినీ గోకులం షెడ్లను పరిశీలించారు. కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ జేడీ డాక్టర్ వెంకటస్వామి, డీడీ డాక్టర్ రమేష్ రెడ్డి, ఏడీ డాక్టర్ ప్రకాష్ పాల్గొన్నారు.

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

విశాలాంధ్ర-కణేకల్లు: బాలికలు తమ తెలివితేటలు శ్రద్ధతో చదువు తో పాటు అన్ని రంగాల్లో రాణించినప్పుడే తమ భవిష్యత్తు ఉన్నత స్థాయికి ఎదుగుగలరని కనేకల్ సిడిపిఓ అన్నారు. జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా కనేకల్ కేజీబీవీ స్కూల్ నందు జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా సమావేశం నిర్వహించారు. ప్రాముఖ్యత, బాలికల హక్కుల గురించి వారి విధుల గురించి మరియు న్యూట్రీషియన్ గురించి విద్యార్థిలకు సిడిపిఓ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రమ శాంతి కేజీబీవీ టీచర్స్, బాలికలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మహిళ స్వీయ రక్షణ శిక్షణ

విశాలాంధ్ర - జెఎన్టియు ఏ : అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలోని విద్యార్థినిలకు మహిళల స్వీయ రక్షణపై శిక్షకుడు శ్రీనివాసరావుతో శిక్షణను ఇచ్చారు. అనుకోని పరిస్థితుల లో ఆత్మ సంరక్షణకై ఎదురుకోవాల్సిన సమయంలో అనుసరించవలసిన మార్గాలు, తర్ఫీదును ఇచ్చారు. కళాశాల చైర్మన్ ఎం అనంత రాముడు మాట్లాడుతూ విద్యార్థినిలు విజ్ఞానంతో పాటు శారీరక దృఢత్వం, విపత్కర స్థితిలో స్వయ రక్షణ నైపుణ్యాలును అనుసరించడం, మానసికంగా ధైర్యాన్ని కోల్పోకుండా అనుసరించవలసిన అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, మహిళా సాధికారిక విభాగం అధికారి టి.మాధవి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం

విశాలాంధ్ర-ఉరవకొండ: జాతీయ బాలిక దినోత్సవాని శుక్రవారం ఉరవకొండ మండలం రాకెట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ ఎడ్యుకేటర్ షఫీ మాట్లాడుతూ ఆడపిల్లల రక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని అన్నారు. ప్రజల్లో చైతన్యం వస్తేనే ఆడపిల్లల హక్కుల పరిరక్షణ సాధ్యమవుతుందని అన్నారు. పురుషులతో సమానంగా విస్తృత అవకాశాలు మహిళలకు ఉన్నాయని తెలిపారు. ఆడపిల్ల చదువుతోనే ఆ ఇల్లు అభివృద్ధి చెందుతుందన్నారు. బాల్య వివాహాలు నేరమని, మహిళలకు ఎన్నో చట్టాలు ఉన్నాయని, వాటిని వినియోగించుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. ఆడపిల్లల చదువు సమాజానికే వెలుగు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం వెంకట దాసు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు రావాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

విశాలాంధ్ర - అనంతపురం : జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వచ్చే పారిశ్రామి కవేత్తలను అన్ని రకాలుగా అన్ని శాఖల వారు ప్రోత్సహించి పరిశ్రమలు ఏర్పాటు చేసేలా మంచి వాతావరణం కలగజేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. శుక్రవారం జిల్లా పరిశ్రమల కేంద్రము అనంతపూర్ లోని కాన్ఫరెన్స్ హాల్లో 54వ జిల్లా పరిశ్రమలు ,ఎగుమతి ప్రోత్సాహక కమిటీ డిస్ట్రిక్ ఇండస్ట్రీస్, ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టము చేసేలా పారిశ్రామికవేత్తలను ఆహ్వానించి వారికి సకాలంలో సింగల్ డెస్క్ పోర్టల్ ద్వారా అన్ని రకాల అనుమతులను అందజేసి పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, జిల్లా పరిశ్రమల అధికారి జీఎం.శ్రీధర్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, కమర్షియల్ టాక్సెస్ డిప్యూటీ కమిషనర్ మురళి మనోహర్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, ఎల్డిఎం నర్సింగరావు, డిటిసి వీర్రాజు, ఏపీపీసీబీ ముని ప్రసాద్, ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ కేశవులు, మైన్స్ డిడి వెంకటేశ్వర్లు, ఏపీఐఐసి జెడ్ఎం సోనీ, ఏపీఎస్ఎఫ్సి బిఎం మహేష్, డిపిఎం నాగరాజు నాయుడు, జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, డిఎస్డిఓ ప్రతాపరెడ్డి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి రామసుబ్బారెడ్డి, ఆయా శాఖల అధికారులు, పలువురు మెంబర్లు పాల్గొన్నారు.

ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా..?

విశాలాంధ్ర - అనంతపురం క్రైం: నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న కూడా సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోలేదని ఏఐఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి అన్నారు. శుక్రవారం ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆర్ ఐ ఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి మాట్లాడుతూ కళాశాల యాజమాన్యం ఫీజుల పేరుతో విద్యార్థులను వేధించటం వల్ల విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటున్నారన్నారు. కళాశాల వైపు ఆర్ఐఓ వెంకటరమణ నాయక్ కన్నెత్తి కూడా చూడలేదని, విద్యార్థి చావుకు కారణమైన నారాయణ కళాశాల యాజమాన్యాల పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.నారాయణ కళాశాలకు వత్తాసుగా పనిచేస్తున్న జిల్లా ఆర్ఐఓ వెంకటరమణ నాయక్ ను సస్పెండ్ చేయాలన్నారు.ఫీజులు వసూలు చేసే దాని మీద ఉన్న శ్రద్ధ విద్యార్థుల ప్రాణాలు కాపాడడం బాధాకరమన్నారు. ఈ ధర్నాలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

శింగనమల వాసులకు సిక్స్‌వే శాపమా..?

- మరవకొమ్మమీద బస్సులు వెళ్ళవా..
- అధికారుల మాటలు నీటి మూటలా..
- శింగనమలకు దారెటో తేల్చని అధికారులు

విశాలాంధ్ర-శింగనమల : నియోజకవర్గ కేంద్రమైన శింగనమలకు సిక్స్‌వేతో శాపమా అవునవే అంటున్నారు. శింగనమల మండల ప్రజలు, ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మండల ప్రజలు శింగనమలకు దారేటో తేల్చాలని, మరవకొమ్మ మీద ఆర్టీసీ బస్సులు నడపాలని అర్జీల రూపంలో విన్నపాలు చేసిననూ అధికారుల మాటలు నీటి మూటలుగా మిగిలాయని ఆర్టీసీ బస్సులు మరవ కొమ్మమీద నడపకుండా సిక్స్‌వేలోనే వెళుతున్నాయని, తాడిపత్రి అనంతపూర్ పట్టణాలకు వెళ్లాలంటే సిక్స్‌వేలోకి వెళ్లి ప్యాసింజర్లు పడిగాపులు కాస్తున్నారని ఏదో ఒక బస్సును మాత్రమే ఆపి ప్యాసింజర్లని ఎక్కించుకుంటున్నారని మండల ప్రజలు వాపోతున్నారు. శింగనమల మండల కేంద్రంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ ఎమ్మెల్యేలకు సమస్యను అర్జీల రూపంలో తెలిపిననూ కలెక్టర్ ఎమ్మెల్యే మరవకొమ్మకు వెళ్లి పరిశీలించి బస్సులు మరవకొమ్మన తిప్పమని ఆర్టీసీ అధికారులకు ఆదేశాలు జారీ చేసిననూ కలెక్టర్ ఎమ్మెల్యే మాటలు భే ఖాతరు చేస్తూ యధావిధిగా ఆర్టీసీ బస్సులను సిక్స్‌వేలోనే నడుపుతున్నారని, మా బాధలు మా గాథలు వినే నాథుడే లేరని ప్రజలు వాపోతున్నారు. తాడిపత్రి నుండి శింగనమలకు రావాలంటే శివపురం పెద్దమ్మ గుడి దగ్గర దింపుతున్నారని అనంతపురం నుండి శింగనమలకు రావాలంటే సిక్స్‌వేలో దింపి వెళుతున్నారని ముసలి, ముతక, చిన్నపిల్లలు, దివ్యాంగులు, అంగవైకల్యం కలవారి పరిస్థితి వర్ణనాతీతమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా ప్రతినిధులు వస్తున్నారే గాని ప్రజా సమస్యలను పరిష్కరించే దిక్కెవరని మండల ప్రజలు మదన పడుతున్నారు. తాడిపత్రి నుండి శింగనమలకు రహదారి లేని పరిస్థితి దుస్థితి తయారయిందని సిక్స్‌వేతో శింగనమలకు రహదారి లేకుండా శాపంగా మారిందని శాపాన్ని విముక్తి చేసే నాథుడే లేరా అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరవ కొమ్మన బస్సులు, లారీలు, మరే ఇతర వాహనాలు తిరగక మరవ కొమ్మన వ్యాపారస్తులు వ్యాపారాలు లేక తలుపులు మూసుకుంటున్నారని మరవకొమ్మన పర్యాటక ప్రాంతంగా ఏర్పాటు చేస్తామన్న నాయకుల మాటలు నీటి మూటలుగా మిగిలాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు మరువకొమ్మన బస్సులు తిరిగే విధంగా కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

నాగరాజు కుటుంబానికి న్యాయం చేయాలి

-నిండు ప్రాణం ఖరీదు రూ.30 వేలా..
-స్టీల్ ప్లాంట్ ఎదుట ధర్నా సీపీఐ

విశాలాంధ్ర - రాయదుర్గం టౌన్ : ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కోట్రేష్, సిపిఐ తాలూక కార్యవర్గ సభ్యులు తిప్పేస్వామి శుక్ర వారం స్టీల్ ప్లాంట్ ముందు ధర్నా చేసి. మృతి చెందిన వ్యక్తికి న్యాయం చేయండి అని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు నెలల క్రితం భూపా సముద్రం గ్రామానికి చెందిన బోయ నాగరాజ్ అనే వ్యక్తి వాచ్మెన్‌గా గౌసిద్దేశ్వర స్టీల్ ప్లాంట్లో మూడు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారు. అకస్మాత్తుగా ఒక రోజు రాత్రి స్టీల్ ప్లాంట్లో మరణించారు. పరిశ్రమ లోపల చనిపోయిన వ్యక్తిని బయట సెక్యూరిటీ రూమ్‌లోకి తెచ్చి పెట్టిన సందర్భాలు ఉన్నాయి ఆయనకి సాధారణ మరణమా లేదా ఏదైనా విద్యుత్ షాక్‌కి మరణించారా అనే అపోహాలు కూడా వ్యక్తం అవుతున్నాయి ఇలాంటి తరుణంలో ఆ కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకుంటామని స్థానిక స్టీల్ ప్లాంట్ మేనేజర్ ఆ కుటుంబానికి ఇంటి దగ్గరికి వెళ్లి భరోసానిస్తూ రావడం జరిగింది అయిన తర్వాత కేవలం ఆ కుటుంబానికి రూ.30వేలు ఇస్తూ చేతులు దులుపుకున్నారు అక్కడ స్థానికంగా పనిచేసిన వ్యక్తులు ఏమో కంపెనీ ఎండి ఐదు లక్షలు ఇచ్చారు. అని అంటున్నారు. దీనిపై మేనేజర్ అడిగితే పొంతన లేని సమాధానాలు చెప్తున్నారు. ఎండి గారికి ఫోన్ చేయండి మేము మాట్లాడతామంటే నిర్లక్ష్యపు సమాధానాలు మాట్లాడుతు మాట దాట వేస్తున్నారు బోయ నాగరాజు కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని కుటుంబానికి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక స్టీల్ ప్లాంట్ ఎదుట ధర్నా చేస్తే రెండు గంటలైనా బయ టకు రాని ప్లాంట్ యాజమాన్యాలు వారి నిర్లక్ష్యా నికి లోపలికి వెళ్ళిన సిపిఐ ఏఐవైఎఫ్ కార్యకర్తలు మేనేజర్ రూమ్ ముందు ఆందోళన చేసి కుటుంబానికి న్యాయం చేయాలనీ డిమాండ్ చేయడంతో మూడు రోజుల సమయాన్ని కంపెనీ యాజమాన్యం తీసుకోవడం జరిగింది. ఆ కుటుంబానికి 20 లక్షల నష్టపరాన్ని అందజేయాలని మేనేజర్ కి వినతిపత్రం అందజేశారు. అనంతరం తెల్ల పేపంపై సంతకాలు మృతిని మీద అనుమానాలు వ్యక్తమవుతున్న సందర్భంలో పోలీస్ వారు రెవిన్యూ డిపార్ట్మెంట్ పొల్యూషన్ అధికారులు ఉన్నత అధికారులు అందరూ కలిసి సంబంధింత ప్లాంట్లో జరుగుతున్న నిజనిజాలు వెలికితీసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బోయ నాగరాజు, ప్రవీణ్ బంధువులు భారత జాతీయ మహిళా సమైక్య రాయదుర్గం తాలుక ప్రధాన కార్యదర్శి పార్వతి వ్యవసాయ కార్మిక సంఘం రాయదుర్గం తాలూకా అధ్యక్షులు నాగరాజు సిపిఐ మండల కార్యదర్శి దుర్గన్న ఏఐఎస జిల్లా కోశాధికారి అంజి ఏఐవైఎఫ్ రాయదుర్గం తలుక అధ్యక్షులు కుమార్ తాలూక కోశాధికారి నవీన్ సిపిఐ ఏఐవైఎఫ్ నాయకులు సొడప్ప నాగయ్య గంగాధర్ శంకర్ చిన్న అభి విష్ణు జెస్సు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర-గుంతకల్లు: రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అగ్రికల్చర్ కార్యాలయంలో శుక్రవారం వ్యవసాయ శాఖ అధికారి విజయకుమార్‌కు వినతి పత్రం అందజేశారు. సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పి.రాము అధ్యక్షతన ఈ కార్యక్రమానికి ముఖ్య ఆహ్వానితులుగా సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, నియోజకవర్గ సహాయ కార్యదర్శి బి.మహేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి పి రామాంజనేయులు మాట్లాడుతూ రైతులు ఎండనకా వాననకా చల్లనక ఎన్నో కష్టనష్టాలు పడి పంటలు పండిస్తున్నారు. పంటల పండి పంటను అమ్ముకునే సమయానికి మధ్యవర్తులు దళారులు వ్యాపారుల చేతిలో మోసపోతున్నారు. కనుక ప్రభుత్వమే ఈ క్రాప్ బుకింగ్ తో సంబంధం లేకుండా రైతులు పండించినటువంటి ప్రతి గింజను ప్రభుత్వమే గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేయాలని అదేవిధంగా రైతులు పండించిన పంటను నిలువ చేసుకోవడానికి ప్రతి గ్రామంలో గిడ్డంగులు నిర్మించాలి. అదేవిధంగా రైతులు వ్యవసాయ పనిముట్లు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు, ఎరువులు 90 శాతం సబ్సిడీతో ప్రభుత్వమే ఉచితంగా అందించాలి. ప్రభుత్వం వెంటనే అన్నదాత సుఖీభవ పథకం కింద సంవత్సరానికి రూ.20,000 అందించే పథకాన్ని తక్షణమే అమలుపరచాన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ రైతు సంఘం మండల నాయకులు ఉమర్ భాష, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర, జనసేవ దళ్ రాష్ట్ర ఇన్స్పెక్టర్ మురళీకృష్ణ, మండల కమిటీ మెంబర్లు గురు స్వామి, సూర్యనారాయణ, సయ్యద్ భాష తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు ఎస్సైకి సన్మానం

విశాలాంధ్ర - శింగనమల : పుట్లూరు మండలం నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఎస్సై ఈవి వెంకట నరసింహని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన సీపీఐ రైతు సంఘం, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీటి.రామాంజినేయులు, రైతు సంఘం మండల కార్యదర్శి సత్తార్,గోపాల్ యాదవ్, పుట్లూరు మండలానికి నూతన ఎస్సైగా బాధ్యతలు తీసుకున్న టువంటి ఈవి వెంకట నరసింహని మండలంలో నెలకొన్న రైతు సమస్యలు పరిష్కరించాలని వివిధ గ్రామాల లో రైతుల పొలాల దగ్గర తోటల దగ్గర ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కాపర్లు, ఖరీదైన విద్యుత్ మోటార్ల సంబంధించిన వైర్లు మోటార్లు వివిధ రకాల రైతుకు సంబంధించిన పరికరాలను దొంగలు దొంగతనం చేయడం జరుగుతున్నదని, దొంగతనాలను అరికట్టి పరిష్కరించాలని రైతులు ప్రశాంతంగా వ్యవసాయం పైన ఆధారపడి జీవించేలా స్వేచ్ఛను కలిగించాలని రైతులు పొలాల గట్లు దగ్గర పొలం రస్తాల విషయంలో చిన్న చిన్న సమస్యలతో గొడవలు పడుతూ ఇబ్బందులు పడుతున్నారని వాటి సమస్యలు పరిష్కరించాలని ఎస్సైని కోరారు. మండల నాయకులు చిన్న కృష్ణుడు, ఏ చిన్న కుల్లాయప్ప, ఎన్ గోపాలకృష్ణ,రైతు సంఘం మండల నాయకులు అంకిరెడ్డి కుల్లాయప్ప, తదితరులు పాల్గొన్నారు.

లింగ అసమానతలను రూపుమాపాలి

విశాలాంధ్ర-తాడిపత్రి: సమాజంలో ప్రతి ఒక్క బాలుడు బాలికలపై లింగ అసమానతలను రూపుమాపాలని ఐసిడిఎస్ అధికారి ఎస్. షాజీదా బేగం, చుక్కలూరు ప్రాథమిక వైద్యాధికారిని డాక్టర్. లావణ్య పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని చుక్కలూరు హై స్కూల్లో ఐసిడిఎస్ సూపర్వైజర్ బి.విజయకుమారి అధ్యక్షతన జాతీయ బాలిక దినోత్సవం, విద్యార్థులకు లింగవక్షత పై వ్యాసరచన పోటీల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ఐసిడిఎస్ అధికారి ఎస్.షాజీదా బేగం, చుక్కలూరు ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్. లావణ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ దస్తగిరమ్మ, పల్లవి అంగన్వాడీ టీచర్లు ప్రమీల, పెద్దక్క, వాణి స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

విశాలాంధ్ర-యాడికి : అనంతపురం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాడిపత్రి అసెంబ్లీ నియోజకవర్గం 151 యాడికి మండల కేంద్రంలోని వాగ్దేవి హై స్కూల్లో ఓటు హక్కు వినియోగంపై శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి, సంబంధిత రెవెన్యూ అధికారులు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు తహసిల్దార్ ప్రతాపరెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు చేతులమీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ హరినాథ్ రెడ్డి, వాగ్దేవి హై స్కూల్ కరస్పాండెంట్ శివప్రసాద్ రెడ్డి, ఆర్ఐ కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

బేటీ బచావో-బేటీ పడావో

విశాలాంధ్ర-నార్పల: మండల కేంద్రంలోని సుల్తాన్ పేట బాలికల ఉన్నత పాఠశాలలో సిడిపిఓ భారతి ఆధ్యక్షతన భేటీ బచావో బేటి పడావో నినాదంతో జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బాలికలను ఉద్దేశించి సిడిపిఓ భారతి మాట్లాడుతూ ఆడపిల్లలు చదువుకుంటే వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుంది. బాలికలు శక్తివంతంగా తయారు కావాలంటే మానిసకంగా శారీరకంగా ఆత్మవిశ్వాసం ఆత్మ ధైర్యం కలిగి ఉండాలి. బాల్య వివాహాలు జరగడానికి కారణాలు, ఆపటానికి నివారణ మార్గాలు బాల్య వివాహాల వలన కలిగే నష్టాల గురించి వివరించారు. ప్రధానోపాధ్యాయుడు నాగేష్ మాట్లాడుతూ పిల్లల అక్రమ రవాణా అరికట్టాలని, అందుకు అవసరమైన హెల్ప్ లైన్ నెంబర్లు, మొబైల్ ఫోన్ యాప్‌లో ఉంచాలని సూచించారు. ఆడపిల్లలను రక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆడ శిశువు సంఖ్య పెంచడం, చదివించడమే బేటి బచావో బేటి పడావో ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు సునాలిని, మధుమాలిని, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ లావణ్య, లత, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

యావన్మంది ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సర్వే నెం.328-బి, చందన గ్రామం, యాడికి మండలం, అనంతపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వద్ద గల **M/s శ్రీనివాస మినరల్స్** చే విస్తీర్ణం 4.990 హెక్టార్లలో డోలమైట్ మైనింగ్‌ను అభివృద్ధి చేయబడుచున్నది. రాష్ట్ర ఎన్విరాన్ మెంట్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ అథారిటీ (SEIAA EC) ఆర్డర్ నెం. SEIAA / AP / ANT / MIN / 7/ 2022 / 4475 / 192.33 / 189.31 తేది 03.08.2022 చే పర్యావరణ క్లియరెన్స్ ఇవ్వబడినది. సదరు పర్యావరణ క్లియరెన్స్ కాపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాలుష్య నియంత్రణ సంస్థలో లభించును.

సం/- M/s శ్రీనివాస మినరల్స్

మరిన్ని వార్తలు E-PAPERలో

సీసీ రోడ్డుపై ముళ్ళ కంపలు..

విశాలాంధ్ర-అమరాపురం: మండల కేంద్రమైన అమరాపురం స్మశానం ఎదురుగా ఉన్న ఇందిరమ్మ కాలనీకి గత 15 సంవత్సరాల క్రితం అప్పటి ప్రభుత్వం ఇంటి మంజూరు చేయడంతో ఇంట్లో నిర్మించుకున్నామని ప్రభుత్వం ప్రజలకు ఇబ్బంది లేకుండా సీసీ రోడ్డు కూడా వేసి రహదారి సౌకర్యం కల్పించినట్లు అయితే ఇప్పుడు తమ సొంత భూమిలో సీసీ రోడ్డు ఉందని భూమి యజమాని సీసీ రోడ్లకు అడ్డంగా ముళ్ళకంపలు వేసి కాలనీ వాసులకు ఇబ్బందులు సృష్టిస్తున్నట్లు మహిళలు శుక్రవారం ఆందోళన వ్యక్తం చేశారు. గత 15 సంవత్సరాల క్రితం సీసీ రోడ్ల నిర్మాణం సమయంలో కూడా అడ్డు తగలకుండా ఇప్పుడు వచ్చి రోడ్డుకు అడ్డంగా ముళ్ళకంపలు వేయడం ద్వారా తమకు తీవ్ర ఇబ్బంది నెలపొందని కాలనీవాసులు లింగ రాజు, నాగమణి, ఈరక్క, మూర్తి, నాగరాజు,మంజునాథ్,శివన్న, దుర్గాదేవి తదితరులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇంద్రమ్మ కాలనీలో దాదాపు

150 దాకా ఇండ్లు ఉన్నాయని కాలోనివాసులు రోడ్డుకు అడ్డంగా ముళ్ళు కంపలు వేయడం ద్వారా తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. దారి లేకపోతే వృద్ధులు చిన్నపిల్లలు ఎటు వెళ్ళాలని దీన్ని తక్షణం పరిష్కారం చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ దీనిపై స్పందించి న్యాయం చేయాలని లేనిచో మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేస్తామని వారు తెలిపారు.

సోలార్ హబ్ అన్యాక్రాంతం కాకుండా చూడండి

కోర్టు ఉత్తర్వులను ధిక్కరించి పనులు చేస్తున్న శిరిడి సాయి ప్రైవేట్ లిమిటెడ్‌పై చర్యలు తీసుకోండి

సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్..

విశాలాంధ్ర-కదిరి : పెడబల్లి గ్రామ పొలాలలోసోలార్ హబ్ అన్యాక్రాంతం చేస్తూ కోర్టు ఉత్తర్వులను ధిక్కరించి 22పనులు చేస్తున్న శిరిడి సాయి ప్రైవేట్ లిమిటెడ్ పై చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ తెలిపారు. సీపీఐ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పెడబల్లి కొత్తపల్లి గ్రామ పొలంలో సర్వేనెంబర్ 641-1 లో 1ఎకరా 50సెంట్లు, 633-3 లో 1ఎకరా 35 సెంట్లు, 632 -2లో 12సెంట్లు, 633-2లో సెంట్లు, నాలుగింట ఒకభాగం పెడబల్లి గ్రామానికి చెందిన మంజుల,గుర్రప్ప పెద్ద కుమారుడు మంజుల వెంకటరమణకు రావల్సి ఉందన్నారు. ఈ సర్వే నెంబర్లపై ఇప్పటికే మంజుల వెంకటరమణ కదిరి జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు వెల్లారన్నారు. కదిరి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నుండి మంజుల వెంకటరమణకు నాలుగింట ఒక బాగం రావాలని ఫైనల్ డిక్రీ తో పాటు,ఇంజక్షన్ ఆర్డర్ వచ్చిందని ఇదే విషయంపై అప్పటికే భూమిని అక్రమంగా కొనుగోలు చేసిన శిరిడి సాయి కంపెనీకి కదిరి జూనియర్ సివిల్ జడ్జ్ నుండి నోటీసు కూడా వెళ్లడం గమనార్హమన్నారు.

శిరిడి సాయి కంపెనీకి చెందిన డైరెక్టర్ రవి రవికుమార్, మంజుల వెంకటరమణతో శిరిడి సాయి కంపెనీకి భూమి అమ్మిన మంజుల రామకృష్ణ వద్ద నష్టపరిహారాన్ని చెల్లించేంత వరకు మంజుల వెంకటరమణ భూమిలో సోలార్ హబ్ లో పనులు చెయ్యమని నోటీసులు వెనక్కి తీసుకోవాలని చెప్పారని, అందుకు మంజుల వెంకట రమణ ఒప్పుకోకపోవడంతో అక్రమంగా పనులు జరుపడం ఎంత వరకు సమంజసం మన్నారు.బాధితుడు వెంకటరమణ సోలార్ హబ్ పనులు జరుగుతున్న ప్రదేశంలో భార్య ప్రమీలతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడతానని హెచ్చరించాడు. తన పొలంలో పనులు ఆపకపోతే పొలంలోనే బాధితుడు, వెంకట రమణ అతని భార్య ప్రమీల, ఆత్మ హత్య చేసుకుంటామని చెప్పడం జరిగిందని ఇకనైనా సంబంధిత అధికారులు సోలార్ హబ్ కబ్జాదారుల నుండి తనకు న్యాయం చేయాలని లేని పక్షంలో బాధితులకు న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటామని సిపిఐ వేమయ్య యాదవ్ తెలిపారు. రైతు మంజుల వెంకటరమణకు న్యాయం జరగని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని వేమయ్య యాదవ్ హెచ్చరించారు.

కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-రొళ్ల: బీసీ,ఈబీసీ కమ్మ,క్షత్రియ,రెడ్డి,వైశ్య,కాపు తదితర కార్పొరేషన్ రుణాలను ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఇంచార్జ్ ఎంపీడీవో డి.రామారావు ప్రకటనలో తెలిపారు. కాపు కార్పొరేషన్ కు 21 నుంచి 50 ఏళ్లు లోపు వారు అర్హులని మిగతా కార్పొరేషన్లకు 21 నుంచి 60 ఏళ్ల లోపు వారు అర్హులన్నారు వారు ఏపీవో బిఎమ్ ఎమ్ఎస్ వెబ్సైట్లో కుల,పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం రేషన్ కార్డు ఆధార్ కార్డు బ్యాంక్ పాస్ పుస్తకము రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటో చరవాణి నంబర్‌ను నమోదు చేసి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

మద్యం దుకాణాల లాటరీ తీసిన కలెక్టర్

విశాలాంధ్ర-పుట్టపర్తి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో ఉన్నటువంటి కల్లు గీత కులాల వారికీ 10% మద్యం షాపులను రిజర్వు చేస్తూ మొత్తం 335 షాప్‌లకు ప్రత్యేకమైన నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ సందర్భంగా శుక్రవారం శ్రీసత్యసాయి జిల్లాకు సంబంధించి గౌడ్, ఈడిగ, గౌడ అనే 03 కల్లు గీత ఉప కులాలను గుర్తించి, గౌడ్ వారికీ ఒకటి, ఈడిగ వారికీ 07 మరియు గౌడ వారికీ ఒకటి మొత్తంగా 9మద్యం షాపులను కేటాయించటం జరిగిందని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారి గోవింద నాయక్ తెలిపారు. ఈ షెడ్యూల్‌లో భాగంగా పుట్టపర్తి పట్టణంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు కలెక్టర్ టీఎస్ చేతన్ ఆధ్వర్యంలో ఆయా కులాలకు, ఆయా షాపులను కేటాయించే లాటరీ ప్రక్రియ నిర్వహించారు. ఈ లాటరీలో కదిరి మున్సిపాలిటీ గౌడ్ కులస్తులకు, తాడిమర్రి మండలం గౌడ కులస్తులకు, తగలగా, మిగిలిన ఏడు ప్రాంతాలు ఈడిగ కులస్తులకు లాటరీ తగిలింది. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి గంగాద్రి, స్థానిక జిల్లా కల్లు గీత ఉప కులాల నాయకులు గంగాధర్ గౌడ్, హరికృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ పోటీలకు చిగిచెర్ల విద్యార్థి

విశాలాంధ్ర - ధర్మవరం : అంతర్జాతీయ జూడో ఎంపిక పోటీలకు ధర్మవరం మండల పరిధిలోని చిగిచెర్ల గ్రామం లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థి అఫ్జల్ మహారాజ్ కైవసం చేసుకోవడం జరిగిందని హెడ్మాస్టర్ తిమ్మారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రతాపరెడ్డి తెలిపారు. అనం తరం వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన స్కూల్ గేమ్స్ జూడో పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి బ్రంజ్ మెడల్ సాధించిన అఫ్జల్ మెహరాజ్ కు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది అని తెలిపారు. అంతర్జాతీయ ఎంపిక పోటీలకు పిలుపు వచ్చింది అని,భోపాల్ లోని నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సెన్స్‌లో జనవరి 25 నుంచి జనవరి 30 వరకు జరిగే అంతర్జాతీయ ఎంపిక పోటీలకు ఎంపిక చేయడం జరిగింద న్నారు. ఇక్కడ ఎంపిక అయితే(ఎన్సీఐఓ) నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ భోపాల్లో సీటు లభిస్తుంది అని, అంతర్జాతీయ పోటీలలో పాల్గొనే భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించడం జరుగుతుందన్నారు. చిగిచెర్ల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న అఫ్జల్ మెహరాజ్ జూడోలో గత నాలుగు సంవత్సరాలుగా మంచి ప్రతిభ కనపరచడం ద్వారా ఈ అంతర్జాతీయ ఎంపిక పోటీలకు ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంపిక కావడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థి అఫ్జల్ మహారాజ్ ను ఫిజికల్ డైరెక్టర్ ప్రతాపరెడ్డి, హెడ్ మాస్టర్ తిమ్మారెడ్డి , పాఠశాల కమిటీ, గ్రామ ప్రజలు, తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-ధర్మవరం: అనంతపురంలోని నారా యణ హాస్టల్ బాయ్స్ క్యాంపస్‌లో ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న చరణ్ ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య బత్తలపల్లి మండల కార్యదర్శి వెంకటేష్ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు నాగభూషణ సన్న పెద్దన్న తదితర నాయకులు మృతి చెందిన విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులను జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి ఆత్మహత్యకు గల కారణాలను పోలీసులు ఆరాధిసి, న్యాయం జరిగేలా చూస్తామని వారు తెలిపారు.

పరిటాల రవి వర్ధంతిలో పటిష్టమైన భద్రతా చర్యలు

విశాలాంధ్ర-ధర్మవరం: రామగిరి మండలం వెంకటాపురంలో పరిటాల రవి 20వ వర్ధంతి సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వినూత్నమైన భద్రతా చర్యలు చేపట్టారు. ఇటీవల ధర్మవరం డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన హేమంత్ కుమార్ ఈ కార్యక్రమం భద్రతా ఏర్పాట్లకు ప్రధాన సమన్వయకర్తగా వ్యవహరించారు. డి.ఎస్.పి ఆధ్వర్యంలో డాగ్ స్క్వాడ్, బాంబ్ డిటెక్షన్ టీమ్, ప్రత్యేక బృందాలు, షాడో టీమ్స్ వినియోగించి భద్రతా పకడ్బందీగా నిర్వహించారు. వెంకటాపురం గ్రామం కార్యక్రమానికి కేంద్ర బిందువుగా ఉండటంతో ముందస్తుగా అన్ని రకాల అవాంఛనీయ పరిణామాలను నివారించడానికి చర్యలు తీసుకున్నారు. కార్యక్రమానికి విచ్చేసిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖులకు మరింత భద్రతను కల్పిస్తూ వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టారు.భద్రతా ఏర్పాట్లలో పోలీసు విభాగం చూపించిన తక్షణ చర్యలు మరియు సమర్థత ప్రజల నుండి ప్రశంసలు అందుకున్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణములోని శ్రీ సత్య సాయి సేవా సమితి-2 సుబ్బదాసు మందిరం కన్వీనర్ సాంబశివుడు ఆధ్వర్యంలో పట్టణములోని యాచకులకు, గొట్లూర్ వృద్ధాశ్రమములకు, నార్సింపల్లి వృద్ధాశ్రమము లలో వైద్య శిబిరమును నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి 600 మంది కు ప్రముఖ వైద్యులచే ఉచితంగా వైద్య చికిత్సలను అందించారు. అనంతరం 250 మందికి ఉచితంగా మందులను కూడా పంపిణీ చేసినట్లు కన్వీనర్ సాంబశివుడు తెలిపారు. మానవసేవే మాధవసేవ అన్న స్ఫూర్తితో పుట్టపర్తి బాబా ఆశీస్సులతో ఈ శిబిరమును నిర్వహించడం మాకెంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. అంతేకాకుండా వివిధ సేవా కార్యక్రమాలు కూడా తమ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

మామూళ్ల మత్తులో ఇరిగేషన్ అధికార గణం





విశాలాంధ్ర-పుట్టపర్తి: కబ్జాకు కాదేది అనర్హం అన్నట్టు పుట్టపర్తి పరిసర ప్రాంతాల్లో భూమాఫియా దందా నడుస్తోంది. భూములను పప్పు బెల్లాల్ల కొందరు పంచిపెట్టుకుంటున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ఎకరాలకు ఎకరాలు పరాధీనం అయిపోతున్నా ఇదంతా మామూలే మాకు కావాల్సింది మామూల్లే అన్నట్టు కొందరు అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. గత మూడేళ్లుగా పుట్టపర్తి పరిసర ప్రాంతాల్లో మరీ ముఖ్యంగా ఇరిగేషన్ భూముల్లో రాత్రికి రాత్రే కొందరి పేరిట పట్టాలు పుట్టుకొస్తున్నా , వాగులు, వంకలు నదులను కూడా ఆక్రమించి కాజేస్తున్నా అధికారులు వారికే వత్తాసు పలుకుతున్నారు. శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి అనగానే ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఆధ్యాత్మిక నగరి,సుందరమైన నదీ పరివాహక ప్రాంతం, పచ్చటి వాతావరణం కనిపించేది కానీ ఇదంతా గతం. ఇప్పుడు అక్కడ భూమాఫియా రాజ్యం నడుస్తోంది. జిల్లా కేంద్రం అయినప్పటి నుంచి కొందరు రాబందుల్లా భూములను చెరబట్టినా వాగులు, వంకలు సెలయేర్లను కబ్జా చేసి కట్టడాలు కడుతున్నా.. భవనాలు నిర్మిస్తున్నా.. అధికారులకు చీమకుట్టినట్లు కూడా లేదు. కోట్లాది రూపాయల భూముల్లో రాత్రికి రాత్రే పట్టాలు పుట్టుకొస్తున్న ఏమీ ఎరుగునట్టు వ్యవహరిస్తున్నారు. ఒకటి కాదు రెండు కాదు పుట్టపర్తి పరిసర ప్రాంతాల్లో వందల ఎకరాలు ఇలా అన్యాక్రాంతమైపోతున్నా పట్టించుకునేవారు కరువయ్యారు .పుట్టపర్తి మున్సిపల్ పరిధి బీడుపల్లి పొలం సర్వే నెంబర్: 5-10లో 2.45 ఎకరాల ఇరిగేషన్ భూమి, సర్వే నంబర్ 80లో 0.77 ఎకరాల రాళ్లగుట్టకు రెవిన్యూ అధికారులు నిరుపేద కోటీశ్వరుడు బీడుపల్లి విజయభాస్కర్ రెడ్డి పేరిట1బీలు చేయించి ఇవ్వడంపై పలు విమర్శలు తలెత్తుతున్నాయి. ఇవే కాకుండా అదే వ్యక్తి పేరిట మరికొన్ని సర్వే నంబర్లతో 1బీలు చేయించి రెవెన్యూ అధికారులు ముడుపులు, విలువైన కానుకలు ఆయన నుంచి తీసుకున్నట్లు ఆరోపణలు వినపడుతున్నాయి. అక్కడ ఉండవలసిన ఇరిగేషన్ భూమి, రాళ్లగుట్టలు చదును చేసి ప్రైవేట్ కళాశాల నిర్మించుకొని, అందులోనే విలాసవంతమైన భవనంలో ఆయన సేదతీరుతూ ఉన్నారు. దీనిని ప్రశ్నించిన వారిపై కన్నెర్ర చేయడం ఆయన వంతుగా మారింది. గత 2నెలల క్రితం ఆ కళాశాల నిర్వాహకుల నిర్లక్ష్యంతో అందులో చదివే ఓవిద్యార్థి మరణించడం జరిగింది. ఈ ఘటన మరువకముందే కళాశాల చాలావరకు ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మించినట్లు వెలుగులోకి రావడంతో చేర్చుని అంశంగా మారింది. ఆక్రమించిన ప్రభుత్వ భూమి మొత్తం కళాశాల ముఖ ద్వారం నుంచి మొదలవుతుందని అందరి వాదనలు. ఈకళాశాలలో రజకుల కోసం కేటాయించిన ధోబి గాట్ గతంలో ఉండేది. దీనికి సంబంధించి బోరుబావి కూడా ఉండేదని, దానిని కూడా ఆయన ఆక్రమించి బోరు బావిని సైతం ఉపయోగించుకుంటున్నట్లు బీడుపల్లి గ్రామస్తులు తెలిపారు. ఇదే కాకుండా పుట్టపర్తిలో సర్వే నంబర్ 276-3, 64.4 ఎకరాల భూమి ఉండగా, 18.35 ఎకరాల భూమి ఆక్రమణకు గురైంది. సర్వే నంబర్ 275-5, 19.97 ఎకరాల భూమి ఉండగా 3.56 ఎకరాల భూమి ఆక్రమణకు గురైంది. సర్వే నెంబర్ 344.3లో 296.7 ఎకరాల భూమి ఉండగా 47.14 ఎకరాల భూమి ఆక్రమణకు గురైంది. పూర్తిగా 354.34 ఎకరాల భూమి ఉండవలసి ఉండగా 69.25 ఎకరాల భూమి ఆక్రమణకు గురైనట్లు ఇరిగేషన్ లెక్కలు చెబుతున్నాయి. ఈ సర్వే నెంబర్లలో కొందరు రైతులు రెవెన్యూ అధికారులు ఇచ్చిన డీ-పట్టా ఆధారంగా పంటలు వేసుకుని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మరి కొందరు ఇదే అదనుగా చూసుకుని ఏకంగా భవంతులే నిర్మించారు, నిర్మిస్తున్నారు. గత ఆరు నెలల నుంచి చిత్రావతి నది పరివాహక భూముల్లో భవంతులు నిర్మించడానికి స్థలాలను సిద్ధం చేస్తున్నారు. విషయం తెలిసినా ఇరిగేషన్ అధికారులు మాత్రం చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇలా వందల ఎకరాలు కబ్జాకు గురైనా, అవుతూనే ఉన్నా ఉన్నతాధికారులు సైతం చోద్యం చూస్తుండడం విస్మయం కలిగిస్తోంది. భూములు ఆక్రమణకు గురవుతున్నాయని ప్రజాసంఘాల నాయకులు ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్తే అవునా.. విషయాన్ని రెవెన్యూ అధికారులకు తెలియజేస్తాం చర్యలు తీసుకోవాల్సింది వారే అంటూ నింపాదిగా సమాధానం ఇస్తున్నారు. రెవెన్యూ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్తే ఆ భూములు ఇరిగేషన్ పరిధిలో ఉన్నాయి కదా అంటూ దాటవేత ధోరణిలో మాట్లాడుతున్నారు. ఆక్రమణకు గురైన స్థలాల్లో పెద్ద పెద్ద భవంతులు, కట్టడాలు పూర్తయ్యే వరకు ఇలా ఒకరిపై ఒకరు సాకులు చెప్పుకుంటూ కాలం గడిపేస్తున్నారు. చివరాఖరులో కొందరికి నోటీసులు ఇచ్చి మామూళ్ళు ముట్టగానే ఆ భూముల్లో ఏ సమస్య లేనట్లు అధికారులు చెబుతున్న తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

పని గంటల భారం తగ్గించాలి

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండల కేంద్రంలోని స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో శుక్రవారం సిపిఐ పార్టీ మండల కార్యదర్శి బాలస్వామి అధ్యక్షతన నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బాలస్వామి మాట్లాడుతూ సోమందపల్లి మండల కేంద్రంలో 8 కలర్ ఫ్యాక్టరీలో 50 మంది కార్మికులు పనిచేస్తున్నారని ఫ్యాక్టరీల యాజమాన్యం తమిళనాడు నుంచి సోమందపల్లి మండల కేంద్రంలో ఫ్యాక్టరీలు ఏర్పాటు చేసి కార్మికులకు ఉదయం 7 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు పనిచేయిస్తున్నారని ఆరోపించారు. పని గంటల భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలన్నారు. నూతన కార్యవర్గం కలర్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేసేందుకు సిద్ధమవుతందని పిలుపునిచ్చారు.

నూతన కమిటీ ఎన్నిక : కార్మిక సంఘం మండల అధ్యక్షులుగా లింగప్ప ,ప్రధాన కార్యదర్శిగా కుమారు, ఉపాధ్యక్షులుగా లక్ష్మీనారాయణ ,సహాయ కార్యదర్శిగా రాజు, కోశాధికారిగా కే శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా కే.రాజారెడ్డి, ట్రెజరర్‌గా సంజీవప్ప, కమిటీ సభ్యులుగా కే గోవిందప్ప, లక్ష్మీనారాయణ, కే శ్రీనివాసులు హనుమంతప్ప ,ఆదినారాయణ ,నరసింహప్ప, అనిల్ కుమార్, సంజీవ రాయుడు ,మూర్తి ,అశ్వర్ తప్ప ,హనుమంతు మొత్తం 20 మందితో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది పేర్కొన్నారు.

ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని స్థానిక కే .హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల మధ్య జాతీయ బాలికా దినోత్సవం మహిళా సాధికారత సెల్ (ఉమెన్ ఎంపొర్మెంట్ సెల్) కో-ఆర్డినేటర్ యం.భువనేశ్వరి, విద్యార్థులను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డా.కె.ప్రభాకర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారత దేశంలో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న విద్య పోషకాహారం, బాల్య వివాహాలు, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, సామాజిక అభివృద్ధి , ఎదుగుదల వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డా ఎస్. చిట్టెమ్మ, డా.బి. త్రివేణి,డా. ఎస్ షమీవుల్లా డా. బి.గోపాల్ నాయక్, ఎ.కిరణ్ కుమార్, యం.భువనేశ్వరి, యం.పుష్పావతి బి.ఆనంద్, యం.సరస్వతి, .బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలలో... ప్రతి బాలిక అకుంఠిత దీక్షతో ముందుకు వెళ్లాలని, అప్పుడే భవిష్యత్తు బంగారు భవిష్యత్తు అవుతుందని కళాశాల కరెస్పాండెంట్ భాస్కర్ రెడ్డి, డైరెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి, ప్రిన్సిపాల్ హర్షవర్ధన్ తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి రమేష్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర-కదిరి టౌన్ : గాండ్లపెంట చిన్న మిట్ట శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి వైసీపీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తల హరిప్రసాద్ లక్ష రూపాయలు భూరి విరాళం శుక్రవారం ఇచ్చారు. చెప్పిన మాట మేరకు స్వల్ప కాలంలోనే మరో మారు అడిగించుకోకుండా తనే ఫోన్ చేసి ఫోన్‌పే ద్వారా పంపినటువంటి డాక్టర్ బత్తుల హరి ప్రసాద్ మంచి హృదయానికి గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. వారికి వారి కుటుంబ సభ్యులకు ఆయురా రోగ్యాలు అష్టైశ్వర్యాలు ఆ దేవదేవుడు అయ్యప్ప స్వామి వారికి ప్రసాదించాలని వారు కోరారు.

బాలికలు అన్ని రంగాల్లోనూ రాణించాలి



విశాలాంధ్ర-పెనుకొండ: పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ కేశవరావు అధ్యక్షతన జాతీయ బాలిక దినోత్సవం ఏర్పాటు చేశారు. ప్రిన్సిపల్ ప్రసంగిస్తూ ప్రస్తుత సమాజంలో బాలికలకు ఎన్నో అవకాశాలు ప్రభుత్వాలు కల్పించడం జరిగిందని వాటిని సద్వినియోగం చేసుకొని వారు ముందంజలో నిలవాలని కోరారు. స్త్రీ పురుష నిష్పత్తి సమానంగా నిలవాలంటే ఆడవారి పట్ల సమాజ వివక్ష వ్యక్తిగత వివక్షలు మానాలని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. జయప్ప కోరారు. ఈ కార్యక్రమంలో ఐ క్యు ఏసి సమన్వయకర్త యశోద రాణి ప్రసంగిస్తూ స్త్రీలకు పూర్వపు రోజులతో పోలిస్తే ప్రస్తుత రోజుల్లో మంచి అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు. కనుక విద్యార్థినులు అన్ని రంగాల్లో పురోగమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రతాప్, రామన్న, చంద్రమోహన్, కాంతారావు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: క్రమశిక్షణతో కూడిన విద్యను ప్రతి బాలిక అభ్యసించినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని కరెస్పాండెంట్ నరేంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా సాయి నగర్లో గల సూర్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో జాతీయ బాలిక దినోత్సవ కార్యక్రమాన్ని విద్యార్థుల నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొత్తపేటలోని మునిసిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో... బాలికలకు చదువుతోపాటు రక్షణ సంస్థలపై తప్పక అవగాహన కలిగి ఉండాలని హెడ్మాస్టర్ మేరీ వర కుమారి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని కొత్తపేటలో గల ప్రభుత్వ మునిసిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమాన్ని బాలికలు, ఉపాధ్యాయుల నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పురంలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - హిందూపురం : శ్రీ సత్యసాయి కెమిస్ట్, డ్రగ్గిస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం హిందూపురం డ్రగ్స్ ఇన్స్పెక్టర్ కార్యాలయ సమీపంలో ఏఐఓసిడి అధ్యక్షులు 75వ పుట్టినరోజు సందర్భంగా 49 మంది రక్తం దానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కెమిస్ట్రీ అధ్యక్షులు శివకుమార్, సెక్రటరీ నాగరాజు, ట్రెసు అజంతుల్లా, రాజేష్, శివ ప్రకాష్ తోపాటు శ్రీ సత్యసాయి జిల్లా కెమిస్ట్ సోదరులు, జిల్లా వ్యాప్త మెడికల్ రెప్స్ పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

విశాలాంధ్ర-నంబులపూలకుంట: మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో శుక్రవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలకు మహిళా చట్టాలపై,బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రత,గుడ్ టచ్, బ్యాడ్ టచ్ తదితర విషయాలను విద్యార్థినులతో రోల్ ప్లే ద్వారా వివరించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు నరసమ్మ,మౌలాబీ, లక్ష్మీదేవి,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పరిటాల రవి

ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్..

విశాలాంధ్ర-కదిరి : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల హృదయాల్లో స్థానం సంపాదించుకున్న ఏకైక వ్యక్తి పరిటాల రవీంద్ర అని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. శుక్రవారం పరిటాల రవి 20వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం ఆశయాల సాధన కోసం పని పని చేస్తమన్నారు. పరిటాల రవి భౌతికంగా మన నుంచి దూరమైనప్పటికీ అందరి హృదయాలలో ఇప్పటికీ ఎప్పటికీ సజీవంగా ఉన్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్‌తో పాటు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

లైన్ మాన్ మృతిపై విచారణ జరిపిస్తాం

విశాలాంధ్ర - అగళి : మండలంలోని కురసంగనపల్లి గ్రామ సమీపంలో గురువారం నగేష్ పొలంలో ఎగ్రిఫీజ్ వేసే క్రమంలో విద్యుత్ ఘాతంతో మృతి చెందిన లైన్ మాన్ శివకుమార్ మృతి పట్ల సమగ్ర విచారణ జరిపిస్తామని డి ఇ భూపతి తెలిపారు. శుక్రవారం అయన లైన్ మాన్ శివకుమార్ మృతి చెందిన ప్రాంతాన్ని పరిశీలించారు. రైతు నగేష్ తో మాట్లాడి శివకుమార్ మృతి ఎలా జరిగిందన్నా విషయంపై చర్చించి అతని నుంచి వివరాలు సేకరించారు. అనంతరం రామనపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ కు వెళ్లి రికార్డులను పరిశీలించారు. ఎల్ సి తీసుకొన్న సమయం బుక్ లో నమోదైన వివరాలు క్షుణంగా పరిశీలించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ లైన్ మాన్ శివకుమార్ మృతి ఎలా జరిగిందన్నా దానిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి బాద్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎ ఇ నాగరాజు లైన్ మాన్ ఉమాపతి రైతు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంచార్జ్ తహశీల్దారుగా వెంకటేశులు

విశాలాంధ్ర-చిలమత్తూరు : మండల కేంద్రంలోని స్థానిక రెవెన్యూ కార్యాలయంలో శుక్రవారం హిందూపురం తహసిల్దార్ వెంకటేశులు చిలమత్తూరు ఇంచార్జ్ తహసిల్దారుగా స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ ఎటువంటి ఒత్తిళ్లకు లొంగకుండా మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ నా వంతు బాధ్యతలు చేపడతానని తెలిపారు.

మహిళా సంఘ సభ్యులతో సమీక్ష సమావేశం

విశాలాంధ్ర - గుడిబండ : మండల కేంద్రంలోని మహిళ మండల సమైక్య భవనంలో సెక్టర్ కోఆర్డినేటర్లతో యానిమేటర్‌లు గ్రామ సంఘాల సమైక్య లీడర్లతో ఏరియా కోఆర్డినేటర్ నాగరాజు,ఏపీఎం తిప్పన్న సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఉద్దేశంతోనే ప్రభుత్వం గ్రామస్థాయిలో మహిళా సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య లీడర్లు కమలమ్మ,భాగ్యమ్మ,సెక్టర్ కోఆర్డినేటర్‌లు మండలంలోని గ్రామ సమాఖ్య లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శనివారం 25, జనవరి 2025

ఉచిత వైద్య చికిత్స శిబిరం

విశాలాంధ్ర - ధర్మవరం : పట్టణంలోని తొగట వీధిలో గల శ్రీ శాంత కళా చౌడేశ్వరి దేవి ఆలయ ఆవరణములో ఈనెల 26వ తేదీ ఆదివారం ఉదయం పది గంటలకు నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు 107 వ ఉచిత వైద్య చికిత్స శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు బి.వెంకటరమణ, కోశాధికారి దాసరి వెంకటేశులు (చిట్టి), కార్యదర్శులు రాధాకృష్ణ, బండి నాగరాజు, మామిళ్ళ స్వతనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల కోసమే ఈ ఉచిత శిబిరాన్ని నిర్వహిస్తున్నామని, వృద్ధులు పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉచిత వైద్య చికిత్సలతో పాటు ఒక నెలకు సరిపడు. మందులను ఉచితంగా పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు దాసరి కేశమ్మ, కీర్తిశేషులు దాసరి పెద్ద వెంకటేశ్వర్లు, జ్ఞాపకార్థం కుమారుడు దాసరి రమాదేవి, దాసరి వెంకటేశులు వ్యవహరించడం జరుగుతోందని తెలిపారు. ఈ శిబిరంలో వైద్యులు వివేక్ కుల్లాయప్ప, వెంకటేశ్వర్లు, సాయి స్వరూప్, సతీష్ కుమార్, జై దీపు నేత, విట్టల్ పాల్గొని రోగులకు వైద్య చికిత్సలు అందిస్తారని తెలిపారు. అంతేకాకుండా ప్రతినెలా 150 మందికి ఒక్కొక్కరికి 200 రూపాయల చొప్పున ఆలయం కమిటీ ఆధ్వర్యంలో పింఛన్లు కూడా పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. కావున ఈ ఉచిత వైద్య చికిత్స శిబిరమును పేదలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యమును పదిలంగా ఉంచుకోవాలని తెలిపారు.

నట్టల మందు పంపిణీ

విశాలాంధ్ర-బెలుగుప్ప : మండల పరిది లోని బెలుగుప్ప,దుద్దేకుంట గ్రామాల్లో ఈరోజు పశు వైద్య సిబ్బంది పశు ఆరో గ్య శిబిరాలు నిర్వహించారు. బెలుగుప్ప పశువైద్య శిబిరాన్ని ఉరవకొండ డివిజన్ ఉపసంచాలకులు డాక్టర్ జి.వెంకటేషు తనిఖీ చేసి పశువులకు గర్భకోశ పరీక్షలు చేశారు. దుద్దేకుంట పశ వైద్య శిబిరాన్ని కళ్యాణ్ దుర్గం సహాయ సంచాలకులు డాక్టర్ ఎన్ శ్రీనివాసగుప్త తనిఖీ చేసి గర్భకోశ పరీక్షలు చేశారు. కృషి విజ్ఞాన కేంద్రం పశు వైద్య సహాయ శస్త్ర చికిత్సకులు డాక్టర్ హరిణి, తల్లి చనిపోయిన గొర్రె పిల్లలకు సంపూర్ణ ఆహారంగా పాల పొడిని, గొడ్డు మోతు పశువులకు హార్మోన్ ఇంజక్ష న్లను ఉచితంగా అందించారు. పశు వైద్యాధికారులు డాక్టర్ రమేష్, స్రవంతి, రైతులు పాల్గొన్నారు.

రోగులకు సేవ చేయుటలోనే సంతృప్తి

విశాలాంధ్ర-ధర్మవరం : రోగులకు సేవ చేయుటలోనే ఎంతో సంతృప్తి ఉంది అని శ్రీ సత్య సాయి సేవ సమితి కన్వీనర్ నామా ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గల రోగులకు సహాయకులకు మొత్తం 380 మందికి భోజనపు ప్యాకెట్లను, వాటర్ ప్యాకెట్లను ఆసుపత్రిలోని వైద్యులు, సిస్టర్ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. అంతేకాకుండా ప్రత్యేకంగా గర్భిణీ స్త్రీలకు స్వీట్లు కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ నామా ప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సేవాదాతగా శ్రీ సత్య సాయి సేవ సమితి వారు నిర్వహించడం జరిగిందని తెలిపారు. దాతల సహాయ సహకారాలతోనే ఈ నారాయణ సేవా కార్యక్రమాన్ని (అన్నదాన సేవ) చేపడుతున్నట్లు వారు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ మాధవి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా శ్రీ సత్య సాయి సేవ సమితి వారు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ప్రతి ఒక్కరూ దాతలు ముందుకు వచ్చి, ఇటువంటి సేవా కార్యక్రమాలను నిర్వహించి మానవతా విలువలు పెంపొందించేలా కృషి చేయాలని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి తరపున సూపర్డెంట్ మాధవి వారికి కృతజ్ఞతలను తెలియజేశారు. ఇటువంటి సేవ కార్యక్రమాలకు దాతలు ముందుకు రావాలని, సెల్ నెంబర్ 9966047044 గాని 9030444065 గాని సంప్రదించాలన్నరూ. ఈ కార్యక్రమంలో 27 మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

బాలికలు ఉన్నతస్థాయికి ఎదగాలి

విశాలాంధ్ర - అగళి : బాలికలు ఇష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని సీడీపీఓ నాగమల్లేశ్వరి పేర్కొన్నారు. స్థానిక కేజీబీవీ పాఠశాలలలో శుక్రవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికల చదువుకు తల్లిదండ్రులు పూర్తిగా సహకరించాలని తెలిపారు. మధ్యంతర చదువులకు స్వస్తి పలకకుండా బాలురుతో సమానంగా పోటీ పడాలన్నారు. బ్యాల్య వివాహాలు పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమా నికి సూపర్వైజర్ లీలావతి, సీనియర్ అసిస్టెంట్ గురన్న వీఆర్వో దొడ్డే గౌడ్, ఎంఎస్‌కెఎస్, బోతనేతర బృందం తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రిని కలసిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-పెనుకొండ: మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణని తన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసిన పెనుకొండ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీపీలు పెనుకొండ గీత రామ్మోహన్ రెడ్డి, గోరంట్ల ప్రమీల నరసింహ మూర్తి, మాజీ డిసిసి బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్ రెడ్డి, పెనుకొండ వైస్ ఎంపీపీ కురుబరామాం జనేయులు, సర్పంచులు రొద్దం సానిపల్లి పరమేషప్ప, పాలసముద్రం గంగప్ప, పులేరు ప్రభాకర్ రావు, కమ్మవారి పల్లి శివశంకర్ రెడ్డి, కొండాపురం రమణ, వెంకటగిరి పాలెం ఆదినారాయణ ప్ప, తురకల పట్నం ఎంపీటీసీ శ్రీనివాసులు, వానవోలు ఉప సర్పంచ్ బాబు, సమరసింహా రెడ్డి, సాములపల్లి రాము, లక్ష్మి రెడ్డి, అనంద్ కుమార్, బయపరెడ్డి, మల్లికార్జున తదితరులు కలసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాల్సిన అవసరం ఉన్నదని పార్టీ బలోపేతం కోసం అందరము కలిసికట్టుగా పని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అభివృద్ధి పథంలో నడిపిద్దామని వారు తెలిపారు.

ఉపాధి హామీ సిబ్బందితో ఏపీడి సమీక్ష సమావేశం

విశాలాంధ్ర-గుడిబండ : గుడిబండ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల గురించి ఏపీ డి లక్ష్మీనారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో ఎపిఓ భార్గవితో కలసి టెక్నికల్ అసిస్టెంట్లు ,ఫీల్డ్ అసిస్టెంట్లకులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్లు నిబద్ధతతో పనిచేసి ఉపాధి హామీ పథకం కూలీలకు అవగాహన కల్పించి కూలీల అభివృద్ధికి పాటుపడాలని,అలాగే గోకులం షెడ్లను ఫారం ఫండ్ హార్టికల్చర్ కు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా కూలీలకు అవగాహన కల్పించాలని,అలాగే కూలీల సంఖ్యను పెంచడానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు దాస్,కాచికుంట వెంకటేష్, సతీష్ లోకేష్,తిరుమలగౌడ్, శ్రీనివాసులు,పవిత్ర ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

విశాలాంధ్ర-కదిరి టౌన్: ప్రతి బాలిక బాగా చదివి మంచి ఉత్తీర్ణత సాధించి అన్ని రంగాల్లో రాణించాలని వైద్యులు డాక్టర్ అశోక్ రెడ్డి, డాక్టర్ రేణుక రెడ్డిలు సూచించారు. కదిరి రూరల్ పరిధిలోని ఎరుకలవాండ్ల పల్లి సమీపంలో వున్న హరీష్ పాఠశాలలో శుక్రవారం ప్రిన్సిపాల్ యం.యస్. కిరణ్ అధ్యక్షతన జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కస్తూరిబాలో జాతీయ బాలిక దినోత్సవం

విశాలాంధ్ర-గోరంట్ల : గోరంట్ల మండలంలోని ఖాజాపురం లోని కేజీబీవీ పాఠశాల నందు ఐసీడీ ఎస్ ఆధ్వర్యం లో సీడీపీవో రాజేశ్వరి ఆదేసాల మేరకు జాతీయ బాలికా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో ఏం ఏస్ కే సౌందర్య బాయి,అంగన్వాడి టీచర్లులక్ష్మీదేవి, చంద్రకళ,పద్మలత, సౌమ్య, పద్మా బాయి ,జ్యోతి పాల్గొన్నారు.

ఆడపిల్లను రక్షించుకుందాం

విశాలాంధ్ర-అనంతపురం క్రైం: భవిష్యత్ తరానికి ఆడపిల్ల ఎంత అవసరమని ఆడపిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. ఈ. బి.దేవి అన్నారు. మండల పరిధి లోని దయ్యాల కుంటపల్లి గ్రామంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన జాతీయ ఆడపిల్లల దినోత్సవం సభ కు ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ ఆడపిల్లల తల్లితండ్రులు ఆడపిల్ల లను తక్కువ చూడరాదనీ ఆడపిల్ల ను రక్షిదాం ఆడపిల్ల ను చదివిద్దాం సంకల్పం తో "భేటీ బచ్చావో భేటీ పదావో " నినాదం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డెమో అధికారి త్యాగరాజు ,డూప్యూటీ డెమో గంగాధర్, పర్వీన్ , సూపర్ వైజర్ కేసవయ్య ఆరోగ్య కార్యకర్త జే. వెంకటేశులు, ఏఎన్ఎం ఆదిలక్ష్మి,కవిత , ఆశాలు వర్కర్లు పాల్గొన్నారు.

పంచాయతీ సెక్రటరీలతో డీపీవో సమావేశం

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణంలోని ఎంపీపీ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ సెక్రెటరీ లతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ మాట్లాడుతూ, పంచాయితీలలో చేపడుతున్న పారిశుధ్యం, ఎస్ డబ్ల్యు పి సి షెడ్ నిర్వహణ, హౌస్ టాక్స్ తోపాటు ఇతర అంశాల గురించి ప్రస్తావించారు. పంచాయితీ అభివృద్ధిలో పంచాయతీ సెక్రటరీ యొక్క పాత్ర గురించి వివరించారు. కిరికెర పంచాయితీలోని ఓ హెచ్ ఎస్ ఆర్ ట్యాంక్, ఎస్ డబ్ల్యూ పిసి షెడ్డును సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేంద్ర, ఈఓఆర్డి శివకుమార్ తోపాటు పంచాయతీ సెక్రటరీ పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలు పాటించండి

హెల్మెట్, సీటు బెల్టుతోనే వాహనాలను నడపాలి

విశాలాంధ్ర-కదిరి : ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా రోడ్డు నిబంధనలు పాటిస్తూ ప్రయాణం సాగించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వర ప్రసాద్ తెలిపారు. రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా శుక్రవారం పట్టణంలో వాహనాల యజమానులు డ్రైవర్లు, ప్రజలతో కలిసి వాక తాన్ నిర్వహించారు. ద్విచక్ర వాహనదారు లకు గులాబీ పువ్వులు, కర పత్రాలు అందిస్తూ ర్యాలీ నిర్వహించారు. వాహనదారులు హెల్మెట్ లేదా సీటు బెల్టుతో వాహనాలను నడపాలని, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని కోరారు. డ్రైవింగ్ పై డ్రైవర్ల అజాగ్రత్త వలన దేశంలో 87శాతం ప్రమాదాలు జరుగుతున్నాయని పలు సర్వేలు తెలుపుతున్నాయని తెలిపారు. డ్రైవింగ్ చేసేటప్పుడు మద్యం సేవించి నడపరాదని, సెల్ ఫోన్ లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని తెలిపారు. అలా చేసినచో ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా తల్లిదండ్రులు తమ పిల్లలను (మైనారిటీ)కు ద్విచక్ర వాహనాలు ఇచ్చి వాహనాలు నడిపించినచో వారితో పాటు తల్లిదండ్రులకు జరిమానా విధించడమే కాకుండా కేసులు నమోదు చేస్తామని తెలిపారు. కావున ప్రతి వాహనదారుడు నియమ నిబంధనలు పాటించి ప్రమాద రహిత ప్రయాణం చేయాలని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజేష్, పట్టణ సీఐ నారాయణ రెడ్డి, రూరల్ అప్ గ్రేడ్ సీఐ నిరంజన్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

బాలికలు కుటుంబానికి బంగారు భవిష్యత్తు

విశాలాంధ్ర-రొళ్ల: బాలికలు బరువు కాదు మీ కుటుంబానికి బంగారు భవిష్యత్తుగా గుర్తించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సన్నమ్మ ప్రధానోపాధ్యాయుడు యంజారప్ప పేర్కొన్నారు. మండల పరిధిలోని బి.జి హళ్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు వాణి. రత్నమ్మ, రాజ్యలక్ష్మి శకుంతల, ఎల్.మంజుల బి.శివమ్మ, ఎస్.నాగమణి ఎస్. హేమాలత ఎం.శారదమ్మ,పి.కమలమ్మ బాలికలు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ మండల కేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఆర్.డి.టి మరియు మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పెనుకొండ డి ఎస్ పి వెంకటేశ్వర్లు, ఆర్ డి టి మడకశిర రిజినల్ డైరెక్టర్,మల్లికార్జున,పెనుకొండ ప్రాజెక్ట్ మహిళా శిశు అభివృద్ధి పథక అధికారిని డాక్టర్ శాంతలక్ష్మి విచ్చేశారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ బాలలు మన జాతీయ సంపద వారిని కాపాడవలసిన భాద్యత ప్రతి ఒక్కరిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి టి మహిళా విభాగం టీం లీడర్ ఆదినారాయణ, ఏరియా టీం లీడర్ సుధాకర్, ఐ సి డి ఎస్ సూపర్వైజర్ పుష్పలత, పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతిలత,ఉపాధ్యాయులు, న్యాయ విద్యార్థి ప్రవీణ్ కుమార్, ఆర్.డి.టి కౌన్సిలర్ నాగలక్ష్మి, మహిళా పోలీస్ శ్యామల, అంగన్వాడి కార్యకర్తలు మరియు చిన్నారులు పాల్గొన్నారు.

ఘనంగా బాలికల దినోత్సవం

విశాలాంధ్ర-బుక్కపట్నం: మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల నందు శుక్రవారం సిడిపిఓ గాయత్రి ఆధ్వర్యంలో బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ ఆడపిల్లను పుట్టనిద్దాం, బ్రతకనిద్దాం అన్న నినాదం ప్రజలందరికి తెలిపాలని అలాగే ఆడపిల్లను చదవనిద్దాం,ఎదగనిద్దాం అంగ వివక్షత తదితర వాటి పై సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఐసిడిఎస్ సూపర్వైజర్ కౌసల్య సాయి, పాఠశాల ఉపాధ్యాయురాళ్లు అంగన్వాడీ టీచర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నరు.

బాలికల పరిరక్షణే ఐసిడిఎస్ ధ్యేయం

విశాలాంధ్ర - చిలమత్తూర్ : సత్యసాయి జిల్లా పిడి సుధా వరలక్ష్మి ఆదేశాలమేరకు శుక్రవారం హిందూపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ శాంతి అధ్యక్షతన టేకులోడు ఎంజేపీఏపీ పాఠశాలలో బాలికల సంరక్షణే ధ్యేయముగా ఐసీడీఎస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బాలికలతో బాలికలను చదివిద్దాం బాలికలను రక్షిద్దాం అని నినాదాలు చేస్తూ బాలికల పరిరక్షణ అందరి బాధ్యత అంటూ ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిలమత్తూరు మండలం ఎస్ ఐ మున్నీర్ అహ్మద్,ఎంఈఓ సాల్మన్ రాజు,డీసీపీఓ మహేష్, ప్రిన్సిపాల్ శోభా రాణి పాల్గొనారు. చిన్నారులు మహిళలను ఉద్దేశించిన నృత్య ప్రదర్శన తోఆకట్టుకున్నారు. ఇంకా చిన్నారులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీ నిర్వహించి విజేతలకు అతిధులు బహుమతులను అందించారు. అతిధులు పోక్సో చట్టం, గుడ్ టచ్, బాడ్ టచ్, బాల్య వివాహాలు, భవిష్యత్ లో అందరూ ఉన్నత స్థాయికి ఎదగాలని సమాజంలో మహిళలకు ఎదురయ్యే సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండాలని తల్లి తండ్రుల కష్టాన్ని గుర్తించి ప్రతి ఒక్కరూ వారి లక్ష్యం దిశగా అడుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్స్ రాధ, లలిత, సునీత, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

30న ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశం

విశాలాంధ్ర-అనంతపురం: జనవరి 30న ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమీక్షా సమావేశాన్ని స్థానిక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో మధ్యాహ్నం మూడు గంటలకు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి సూపర్డెంట్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ చైర్మన్‌గా, జిల్లా అర్బన్ ఎమ్మెల్యే శ్రీ దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఉప చైర్మన్, అనంత జిల్లా ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, ఆర్డిటి డైరెక్టర్ విశాల ఫెర్రర్, వెంకటరమణ, గంగారాం, యం. నరసింహులు, రత్నమయ్య, ఇతర అధికార సభ్యులతో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొంటారన్నారు.

పీహెచ్‌సికి అవేర్ హెల్త్ అండ్ రీసెర్చ్ సంస్థ చేయూత

విశాలాంధ్ర - రాప్తాడు : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రానికి అవేర్ హెల్త్ అండ్ రీసెర్చ్ స్వచ్ఛంద సంస్థ తన వంతు చేయూత నివ్వడం హర్షణీయమని డాక్టర్ శివకృష్ణ అన్నారు. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా సౌజన్యంతో కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) పథకం కింద శుక్రవారం అవేర్ హెల్త్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ యాజ మాన్యం పి. హెచ్.సికి ఒక వార్మర్, ఆపరేషన్ థియేటర్ టేబుల్, స్టీల్ స్ట్రెచర్ లను అందజేశారు. ఎస్.బి.ఐ రీజనల్ మేనేజర్ కె.రమేష్ బాబు, హెచ్.ఆర్. మేనేజర్ కె.కృష్ణ మాట్లాడుతూ ఈ పరికరాల వలన ఇక్కడ కాన్పు జరిగే స్త్రీలకు, అప్పుడే పుట్టిన పిల్లలకు మరింత ఎక్కువగా ఉపయోగంగా వుంటాయన్నారు. అవేర్ చైర్మన్ మాధవన్ జీ, ప్రాజెక్టు డైరెక్టర్ పి.వరుణకు డాక్టర్ శివకృష్ణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ శివప్రసాద్, ఫ్లోరోసిస్ అధికారి ఆంజనేయులు,ల్యాబ్ టెక్నీషియన్ శ్రీధర్ బాబు, సూపర్వైజర్లు నరసింహా, అరుణ, స్టాఫ్ నర్సు చంద్రకళ, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

అరుదైన శస్త్ర చికిత్స విజయవంతం

విశాలాంధ్ర-పామిడి : పామిడి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ కమలాకర్ ఆద్వర్యంలో తిరుమలేసు అనువ్యక్తికి దెర్మాయిడ్ సిస్టమ్ ఆపరేషన్ చేసారు. గంటలోపే ఆపరేషన్ దిగ్విజయంగా పూర్తీఅయింది. ఈసందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ శివకార్తికేయరెడ్డి, కమలాకర్ మాట్లాడుతూ పామిడిలో ప్రభుత్వం 30పడకల అస్పత్రిని నిర్మించినది అందులో మంచి శస్త్ర చికిత్స నిపుణులు వున్నారన్నది ప్రజలు గుర్తించాలన్నారు. రోగులు కించిత్తు ఓపిక పట్టలేక ఆత్రుతతో ఆర్ అండ్ బి డాక్టర్లను ఆశ్రయించి ప్రాణాలను కోల్పోతున్నారని, ఎంబిబిఎస్ డాక్టర్లు, వైద్య నిపుణులు కల్గిన ఆసుపత్రి అందుబాటులో వుండి వాటిని వినియోగించుకోకుండా ఆర్ అండ్ బిల దగ్గరకు వెళ్లి డబ్బులు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రజలు వైద్యుల సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత్తు వైద్య నిపుణులు రాఘవేంద్ర, నర్సులు శివకుమారి,ఓటి అసిస్టెంట్ ఆంజినప్ప,నూతనంగా ఎన్నికైన కమిటీ అధ్యక్షుడు చిలకల రాజగోపాల్, సభ్యులు పూజారి లక్ష్మీదేవి, లీలా మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

విశాలాంధ్ర-గుత్తి : పట్టణం కస్తూరిబా గాంధీ గురుకులంలో శుక్రవారం స్త్రీ,శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కేజీబీవీ ఎస్ఓ రుద్రాక్షి అధ్యక్షతన జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్త్రీ,శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ సోషల్ కౌన్సిలర్ ఉమాదేవి, ఓ ఎస్ సి మేనేజర్ శాంతమణి, వైద్య అధికారులు అమర్నాథ్, కరాటే మాస్టర్ మురళీకృష్ణ విచ్చేశారు. వక్తలు మాట్లాడుతూ జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బాలికలలో చైతన్యాన్ని నింపుతూ జీవన నైపుణ్యాలు, బాల బాలికల ఆత్మ రక్షణ నైపుణ్య అంశాలను వివరిస్తూ, మహిళా సాధికారిక అంశాలపై శిక్షణ కార్యక్రమాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలోస్త్రీ, శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ సూపర్వైజర్ లక్ష్మీనారాయణమ్మ, పాఠశాల ఉపాధ్యాయినీలు, సిబ్బంది వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైఎస్‌ఆర్‌టియుఎస్ విభాగం అధ్యక్షులుగా శ్రీను



విశాలాంధ్ర-కణేకల్లు: కనేకల్ మండలం నుండి వైఎస్ఆర్సిపి నాయకుడు దాసరి శీనుకు రాయదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్ టి యు ఎస్ విభాగం అధ్యక్షులుగా ఎంచుకున్నారు, పత్రికల విలేకరులతో శీను మాట్లాడుతూ నా పైన నమ్మకం ఉంచి ఈ పదవిని ఇచ్చినందుకు రాయదుర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి కి మరియు అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి కి పార్టీ కార్యకర్తలకు నాయకులకు అందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటూనని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లాఉపాధ్యక్షులు మరెంపల్లె ,మరెన్న.పాటిల్ బ్రహ్మానందరెడ్డి. దాసరి శీన. రచ్చు మర్రి నాగరాజు మారేంపల్లె మహేష్ పాల్గొన్నారు.

ఉచిత పశు వైద్య శిబిరాలు

విశాలాంధ్ర-చిలమత్తూర్: మండల పరిధిలోని శానగానపల్లి,మొరంపల్లి గ్రామాలలో శుక్రవారం ఉచిత పశువైద్య శిబిరాలు డాక్టర్ పురుషోత్తం ఆధ్వర్యంలో నిర్వహించారు. పశువైద్య సేవలను అందించడం, జంతువుల ఆరోగ్యం మరియు ఉత్పాదకతను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకొని అనుభవజ్ఞులైన పశువైద్యుల బృందం వ్యాధి నిర్ధారణ, చికిత్స సిఫార్సులు సాధారణ ఆరోగ్య పరీక్షలతో సహా అనేక రకాల ఆందోళనలను పరిష్కరించింది. వంధ్యత్వానికి సంబంధించిన ఆరు కేసులు నిర్ధారణ చేయబడ్డాయి రైతులు తమ మంద యొక్క పునరుత్పత్తి సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడటానికి తగిన చికిత్సలు సూచించబడ్డాయి. పశువులు గేదెలతో సహా మొత్తం 158 పెద్ద జంతువులు వాటి పెరుగుదల మరియు పాల ఉత్పత్తిపై ప్రభావం చూపే పరాన్నజీవి ఇన్‌ఫెక్షన్ల నుండి రక్షించడానికి పురుగులను తొలగించాయి. అదనంగా, 49 దూడలకు నులిపురుగులు తొలగించబడ్డాయి, వాటి అభివృద్ధి యొక్క కీలకమైన ప్రారంభ దశలలో వాటి ఆరోగ్యాన్ని కాపాడాయి. ఈ శిబిరం చిన్న రూమినెంట్‌ల అవసరాలను కూడా తీర్చింది, 1283 గొర్రెలు మేకలు నులిపురుగుల నివారణ మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పశువైద్య సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

మున్సిపల్ సిబ్బందితో సమీక్ష సమావేశం

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం సాయంకాలం సమయంలో మున్సిపల్ చైర్ పర్సన్ జేసీ ప్రభాకర్ రెడ్డి మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బందితో మున్సిపల్ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధి చందాలన్న, ప్రజలకు మౌలిక వసతులు అయిన త్రాగునీరు, రోడ్లు, వీధిలైట్లు, మురుగనీరు కాలవలు ఏర్పాటు చేయాలంటే ప్రజలు చెల్లించే పనులతోనే అన్నారు. కావున పట్టణంలోని మున్సిపల్ పనులకు సంబంధించి బకాయిపడ్డ ఇంటి పన్నులు, కుళాయి పన్నులు, ఖాళీ స్థలం పన్నులు, గవర్నమెంట్ బిల్డింగులకు తదితర పన్నులను ప్రజల వద్ద నుండి రాబట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ, ఆర్ఐ పవన్ కుమార్, ఆర్ఓ రవిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర - యాడికి : రాయలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దేవరాజు ఆధ్వర్యంలో శుక్రవారం తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు డ్రైడే ఫ్రైడే సందర్భంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఇంటిలోని నీటితొట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ దోమ పుట్టరాదు కుట్టరాదు అనే నినాదంతో గ్రామ ప్రజలకు పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. గ్రామంలో ఎవరికైనను జ్వరం వచ్చినచో రాయలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు వెళ్ళమని తెలిపారు. రాయలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్ ను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు రాయలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని జ్వరంతో వచ్చిన ప్రతి ఒక్కరికి డెంగ్యూ మలేరియా చికెన్ గునియా టైఫాయిడ్ పరీక్షలు నిర్వహించవలెనని ల్యాబ్ టెక్నీషియన్ సాయిలతకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దేవరాజ్, ఎంపీహెచ్వో లక్ష్మన్న, పి హెచ్ ఎం సుమతి,సూపర్వైజర్ సరోజమ్మ,ఎంపి హెచ్ ఎ మేల్ నారాయణస్వామి, ఆశా కార్యకర్త పాల్గొన్నారు.

లారీ యజమానుల సంఘం ప్రాంగణంలో ఆరోగ్య శిబిరం

విశాలాంధ్ర-అనంతపురం : అనంత జిల్లా లారీ యజమానుల సంఘం ప్రాంగణంలో నిర్వహించిన ఆరోగ్య పరీక్ష శిబిరాన్ని ఉప రవాణా కమిష నర్ ఎం.వీర్రాజు ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందని ప్రాంతీయ రవాణా అధికారి సురేష్ నాయుడు పేర్కొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరంలో 126 మంది డ్రైవర్లు లారీ యజమానులకు హృదయ సంబంధిత వ్యాధుల పరీక్షలు, కంటి పరీక్షలు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడ్డాయి అన్నారు. సవేరా హాస్పిటల్ వైద్యులు అందించిన సేవలు కొనియాడారు. ఆరోగ్య పరీక్షల శిబిరం ద్వారా డ్రైవర్లు మరియు లారీ యజమానులు వారి ఆరోగ్యంపై అవగాహన పొందడంతో పాటు ఆరోగ్యకరమైన జీవన విధానాల గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లోమోటార్ వాహన పరిశీలకులు (ఎంవీఐ) డి. శ్రీనివాసులు, లారీ యజమానుల సంఘం అధ్యక్షుడు నీలకంఠం నాయుడు, ఆంధ్రప్రదేశ్ లారీ యజమానుల సంఘం ఉపాధ్యక్షుడు అమరనాథ రెడ్డి,కార్యదర్శి రామలింగేశ్వర రెడ్డి గారు, మరియు సవేరా హాస్పిటల్ డాక్టర్లు ముఖ్యంగా డా.సందీప్ (కార్డియాలజిస్టు), ఆప్తలమిక్ సిబ్బంది, పారా మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

వెంకటనారాయణరెడ్డికి నివాళులు అర్పించిన ఎం.ఎస్.రాజు

విశాలాంధ్ర-శింగనమల : శింగనమల నియోజకవర్గం, శింగనమల మండలం, అలంకరాయునిపేట గ్రామస్తుడు వెంకట నారాయణరెడ్డి మృతిచెందగా ఆయన భౌతికకాయానికి మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్. రాజు నివాళులు అర్పించారు. సొంత గ్రామస్తుడు, పరిచయస్తుడు మృతిచెందడంతో ఎం.ఎస్.రాజు హుటా హుటిన సొంత గ్రామం అలంకరాయుని పేటకు వెళ్లి మృతుని కుటుంబానికి ధైర్యం చెప్పారు. వెంకటనారాయణరెడ్డి మృతిపట్ల తీవ్ర సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

బాలిక విద్యతోనే సమాజంలో మార్పు సాధ్యం

విశాలాంధ్ర-యాడికి: బాలికా విద్యతోనే సమాజంలో మార్పు సాధ్యమని ఐసిడిఎస్ సూపర్ వైజర్ విజయకుమారి తెలిపారు. మండల కేంద్రంలోని స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం బేటీ బచావో -బేటీ పడావో పై అవగాహన ర్యాలీ, సదస్సు నిర్వహించారు. విజయ్ కుమారి మాట్లాడుతూ ప్రతి బాలిక తప్పనిసరిగా విద్యను అభ్యసించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది మహాలక్ష్మి, గీత, కుమారి, విజయ లక్ష్మి, పార్వతి,స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ ఉపాధ్యాయులు తహరున్, జ్ఞానేశ్వరీ, కుమారి, కృష్ణవేణి, సుమాంజలి, అమరావతి తదితరులు పాల్గొన్నారు.